ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలి

డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్

భూపాలపల్లి రూరల్, జనవరి 9 : ఆసుపత్రులకు వచ్చే రోగులకు సరైన చికిత్స అందించి వారికి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని పెంపొందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ మధుసూదన్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, గూగుల్ టైం పాండ్ ఫొటోలను గ్రూపులో పెట్టాలని సూచించారు. గర్భిణులకు అన్ని సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రికి డెలివరీకి వచ్చేలా చూడాలన్నారు. క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించాలన్నారు. క్షయవ్యాధి నమోదులో వెనకబడి ఉన్నామన్నారు. 104, 108 సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. యాస్పిరేషన్ బ్లాక్ అయిన పలిమెల ఆసుపత్రికి కావలసిన ప్లాన్‌ను ఇవ్వాలని సూచించారు. 24గంటలు ఆసుపత్రుల్లో ఇద్దరు డాక్టర్లు ఉండాలని, ప్రతి పీహెచ్‌సీలో, సబ్‌సెంటర్లలో జాయింట్ అకౌంట్ మెయింటెన్ చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ రవిరాథోడ్, పీవోలు డాక్టర్ శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్‌కుమార్, డెమో శ్రీదేవి, ఎంవోలు, ఫార్మాసిస్టులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న కొరిమి రాజ్‌కుమార్

కృష్ణ కాలనీ, జనవరి 9 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సీపీఐ పార్టీ బలోపేతానికి నాయకులంతా సమన్వయంతో పనిచేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని రావి నారాయణరెడ్డి భవన్‌లో ఆ పార్టీ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి అధ్యక్షతన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలోని 11మండలాల్లో సీపీఐ పార్టీ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై పని చేయాలన్నారు. ఈనెల 24న భగత్‌సింగ్ కాలనీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులు హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేశ్, సీపీఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొరిమి సుగుణ, క్యాతరాజు సతీశ్, జిల్లా సమితి నాయకులు రమేశ్, మామిడాల సమ్మిరెడ్డి, పెంట రవి, అన్నారపు రాజేందర్, మాతంగి రామచందర్, ఎం విజేందర్, జీ శ్రీనివాస్, నబి, రాజయ్య, కుమారస్వామి, కుడుదుల వెంకటేశ్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్ పాల్గొన్నారు.

సదరం క్యాంపు షెడ్యూల్ విడుదల

ములుగురూరల్, జనవరి 9 : ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నిర్వహించే మూడు నెలల సదరం క్యాంపు షెడ్యూల్‌ను దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ పీ జగదీశ్వర్ గురువారం విడుదల చేశారు. ఈ నెల 22న శారీరక దివ్యాంగులు, కంటి చూపు పరీక్షలు, 29వ తేదీన వినికిడి లోపం, మూగ, బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత, శారీరక, ఫిబ్రవరి 5న శారీరక, వినికిడి, మూగ, బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత, మార్చి 12న కంటి చూపు, శారీరక, మార్చి 19న వినికిడి లోపం, మూగ, శారీరక, బుద్ధి మాంద్యం, మానసిక రుగ్మత, మార్చి 26న కంటి చూపు, శారీరక దివ్యాంగుల టెస్టులను సదరం క్యాంపులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన, గడవు ముగిసిన సదరం ధృవీకరణ పత్రాలకు ఆధార్‌కార్డుతో మీ సేవ కేంద్రాల్లో రూ.35 చెల్లించి నిర్ధారించిన తేదీల్లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు.

'సాగు భూములకు పట్టాలు అందించాలి'

ఏటూరునాగారం, జనవరి 9 : దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి పట్టాలు అందించాలని, గిరి వికాసం కింద బోర్లు వేసి సాగునీటి సదుపాయం కల్పించాలని మండలంలోని ఎలిశెట్టిపల్లిలో నిర్వహించిన పెసా గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఎలిశెట్టిపల్లిలో గురువారం పెసా గ్రామ సభను నిర్వహించారు. సభలో పెసా జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామ సభలకు ఉన్న అధికారాలను వివరించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులు చేపట్టాలని తీర్మానం చేశారు. గ్రామ సభకు మాజీ సర్పంచ్ చెరుకుల గోపి అధ్యక్షత వహించగా సీడీపీవో ప్రేమలత, ఎఫ్‌బీవో అహ్మద్ పాషా, వీఆర్ఏ శంకర్, పంచాయతీ కార్యదర్శి వినోద్, పెసా ఉపాధ్యక్ష, కార్యదర్శులు చెరుకుల విజయ్‌కుమార్, తుమ్మ నవనీతరావు, మొబిలైజర్ పలక నర్సింహులు, మహిళలు, యువకులు 200మంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

- **ప్రజా ప్రయోజనాల పనుల్లో అలసత్వం వద్దు**
- **తక్షణమే కాంట్రాక్టర్లను మార్చి పనులు ప్రారంభించాలి**
- **జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ**

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్, జనవరి 9 : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనుల్లో జాప్యం తగదని కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. గురువారం ఐడీవోసీ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, టీజీఎం ఎస్ఐడీసీ ఇంజినీరింగ్ అధికారులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భాగిర్థి పేట, చెన్నాపురం, రంగయ్యపల్లి, సుల్తాన్‌పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నవంబర్ 2022 సంవత్సరంలో పూర్తి చేయాల్సి ఉండగా ఎందుకు పూర్తి చేయలేకపోయారని, నిధులు మంజూరు చేసినా ప్రజావసరాల పనుల్లో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో జాప్యం వల్ల ఆరోగ్య పనుల్లో ఆటంకం కలుగుతుందన్నారు. తక్షణమే కాంట్రాక్టర్‌ను మార్చి పనులు ప్రారంభించాలన్నారు. కొత్త కాంట్రాక్టర్ల ద్వారా పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తాడిచర్ల, మహాముత్తారంలో వైద్యుల నివాస గృహాల పనులు పూర్తి చేయాలని, గోరి కొత్తపల్లి, జడలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు ప్రారంభించాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్హర్ మండలం వల్లంకుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని, నీతిఆయోగ్ నిధులతో వైద్యశాఖకు మంజూరు చేసిన పరికరాల వినియోగంపై నివేదికలు అందచేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. పలిమెల, గోరికొత్తపల్లి మండలాల్లో 108అంబులెన్స్‌లు మంజూరుకు ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, పీఆర్ఈ వెంకటేశ్వర్లు, సీపీవో బాబురావు, టీజీఎం ఎస్ఐడీసీ డీఈ ప్రశాంత్ పాల్గొన్నారు.

టీజీవో క్యాలెండర్ ఆవిష్కరణ

గురువారం ఐడీవోసీ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్‌శర్మ టీజీవో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, టీజీవో అధ్యక్షురాలు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, విజయభాస్కర్, సంధాని, డాక్టర్ మధుసూదన్, సిద్ధార్థ, వాలియానాయక్, రాములు, శ్రీనాథ్, చిన్నయ్య గోపాల కృష్ణమూర్తి, ఖాజా మొహినుద్దీన్, శ్రీనివాస్, నాగరాజు, తదితర అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఎస్పీ, సీఐ, ఎస్సైలు

క్యూఆర్ కోడ్‌తో పోలీసు సేవలపై అభిప్రాయాలు

ఏటూరునాగారం, జనవరి 9 : తెలంగాణలో పోలీసులు అందిస్తున్న సేవలపై క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు. స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణ క్యూఆర్ కోడ్ పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అభిప్రాయాలను అందించాలని సూచించారు. మొదటి సారి పోలీసుల సేవలపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం సబ్‌డివిజన్ పరిధిలోని ఏటూరునాగారం, వెంకటాపురం సీఐలు అనుముల శ్రీనివాస్, బండారి కుమార్, ఎస్సైలు తాజుద్దిన్, కృష్ణప్రసాద్, తిరుపతి, వెంకటేశ్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ ఆర్ఎం జీ మాధవరావు

కృష్ణ కాలనీ, జనవరి 9 : ఆర్టీసీ డ్రైవర్లు, సిబ్బందితోపాటు ఇతర వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ ఆర్ఎం జీ మాధవరావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో డీఎం హిందూ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మెయింటనెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ఆర్ఎం మాధవరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డిపోను సందర్శించి మెయింటనెన్స్ పరమైన తగు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి డిపోలో బీఎస్-వీఐ వాహనాలు నడుపుతూ అత్యధిక కేఎంపీలు తెచ్చిన డ్రైవర్ ఎంకే స్వామిని సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఆర్టీసీ డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

కాటారం కేజీబీవీలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

కాటారం, జనవరి 9 : కాటారం కేజీబీవీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు హరిదాసుల వేష ధారణలతో ఆకట్టుకున్నారు. పండుగ ప్రాశస్త్యాన్ని చాటుతూ రంగవల్లులు, బొమ్మల కొలువు, భోగి మంటలు, భోగిపళ్లు, కోడి పందేలు, గాలిపటాలు ఎగరవేయడం, పిండి దంచడం, పిండి తిరగలిలో విసరడం, సకినాలు పోయడం తదితర ప్రదర్శనలు అలరించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత హాజరై మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ, సరిత, అరుణ, సుజాత, మణిమాల, స్వప్న, కవిత, శ్రీలత, లక్ష్మీ, శిరీష, రమ్య, నళిని, విద్యార్థినులు పాల్గొన్నారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవాలి

జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

సోమయ్య కుటుంబ సభ్యులకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యావసర వస్తువులు అందజేస్తున్న ఎస్పీ

భూపాలపల్లి రూరల్, జనవరి 9 : మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డు ఇచ్చి, ప్రభుత్వం నుంచి అనేక ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లి మండలం పంబాపూర్ గ్రామానికి చెందిన అజ్ఞాత మావోయిస్టు మచ్చ సోమయ్య ఇంటికి గురువారం భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే వెళ్లారు. ఆయన భార్య సుగుణమ్మకు దుప్పట్లు, మెడికల్ కిట్, నిత్యావసర వస్తువులను అందజేశారు. అజ్ఞాత మావోయిస్టు కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి జీవనోపాధి, కుటుంబ పరిస్థితి, కుటుంబ నేపథ్యం, పిల్లల పరిస్థితి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ సోమయ్య కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మచ్చ సోమయ్య అలియాస్ సమ్మయ్య అడవి జీవితాన్ని వీడి జనంలోకి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, సీఐ నరేశ్‌కుమార్, ఎస్సైలు సుధాకర్, రమేశ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కడ తేర్చాలని చూశారు.. కటకటాల పాలయ్యారు

- **భర్తపై హత్యాయత్నానికి పాల్పడిన భార్య, కుమారుల అరెస్టు**
- **వివరాలు వెల్లడించిన సీఐ మల్లేశ్**

వివరాలు వెల్లడిస్తున్న సీఐ మల్లేశ్

మొగుళ్లపల్లి, జనవరి 9 : ఆస్తికోసం కట్టుకున్న భర్తను కన్నకుమారులతో కలిసి కడతేర్చాలని చూసిన ఉదంతం బుధవారం బంగ్లాపల్లెలో చోటుచేసుకున్న విషయం విదితమే. కాగా, హత్యాయత్నానికి పాల్పడిన భార్య, కుమారులను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. హత్యాయత్నానికి దారితీసిన వివరాలను చిట్యాల సీఐ డీ మల్లేశ్ గురువారం వెల్లడించారు. మండలంలోని బంగ్లాపల్లె గ్రామానికి చెందిన శాపారపు శ్రీనివాస్ బతుకుదెరువు కోసం దుబాయ్‌కి వెళ్లి తిరిగి వచ్చాడు. భార్య కల్యాణి, ముగ్గురు కుమారులతో కలిసి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పు తీర్చడానికి వ్యవసాయ భూమి అమ్మడానికి శ్రీనివాస్ ప్రయత్నం చేశాడు. భూమి అమ్మడం ఇష్టం లేని భార్య, కుమారులు పలుమార్లు శ్రీనివాస్‌తో గొడవకు దిగారు. ఇటీవల పెద్ద మనుషుల సమక్షంలో కుమారులకు, భార్యకు ఆస్థిలో వాటాలు పంపకాలు చేసుకున్నారు. వారికి పంచగా మిగిలిన భూమి అప్పుల కోసం అమ్మడం ఇష్టంలేని భార్య, ఇద్దరు కుమారులు బుధవారం శ్రీనివాస్‌ను అంతమొందించేందుకు కత్తితో మెడ కింది భాగాన కోసి హత్యచేయబోయారు. వారి నుంచి తప్పించుకుని బాధితుడు ఎంజీఎంలో చికిత్స పొందుతున్నాడు. హత్యాయత్నం చేసిన నిందితులను గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై అశోక్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి

సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి

భూపాలపల్లి రూరల్, జనవరి 9 :ప్రభుత్వ రంగ పరిశ్రమలో ఉద్యోగం పొందడం అదృష్టంగా భావించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం భూపాలపల్లి జీఎం కార్యాలయంలో నిర్వహించిన కారుణ్య నియామక ఉద్యోగ పత్రాల పంపిణీ కార్యక్రమానికి జీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో నూతనంగా చేరిన తొమ్మిది మందికి ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందజేశారు. అనంతరం జీఎం మాట్లాడుతూ నూతనంగా చేరిన ఉద్యోగులు అంకితభావంతో, క్రమశిక్షణతో పనిచేయాలని అన్నారు. సంస్థలో యువ శక్తి పెరుగుతుందని, రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ఆయా కార్యక్రమాల్లో ఎస్‌వోటు జీఎం కవీంద్ర, ఏజీఎం ఎస్ జ్యోతి, ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి, డీజీఎం సివిల్ రవి కుమార్, ఎన్విరాల్‌మెంట్ ఆఫీసర్ పోషమల్లు, ఏరియా సర్వే ఆఫీసర్ దయాకర్ , మేనేజర్ రజినీ, ఎస్టేట్ ఆఫీసర్ కార్తీక్, డీవైపీఎం గుండు రాజు, ఐఎన్‌టీయూసీ యూనియన్ నాయకులు బీ మధుకర్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు మోటపలుకుల రమేశ్, జీఎం ఆఫీస్ అన్ని డిపార్ట్‌మెంట్ల అధికారులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌కు విద్యార్థిని ఎంపిక

ఎంపికైన లక్ష్మీప్రసన్నతో జిల్లా సైన్స్ అధికారి

ములుగురూరల్, జనవరి 9 : జాతీయ స్థాయి సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌కు జిల్లా కేంద్రంలోని సాధన స్కూల్‌కు చెందిన లక్ష్మీప్రసన్న ఎంపికైనట్లు డీఈవో పాణిని తెలిపారు. ఈ నెల 7నుంచి 9వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జెడ్చర్లలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ కనబర్చి ఈ నెల 19వ తేదీ నుంచి పాండిచ్చేరిలో నిర్వహించే సౌత్ ఇండియా పోటీల్లో లక్ష్మీప్రసన్న నాచురల్ పామింగ్ విభాగంలో రూపొందించిన ఎగ్జిబిట్‌తో పాల్గొంటుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మహబూబ్‌నగర్‌లో గురువారం విద్యార్థిని లక్ష్మీప్రసన్న, గైడ్ టీచర్ ప్రణీత్, కరస్పాండెంట్ దుగ్గిరె డ్డి సురేందర్‌రెడ్డిని అభినందించారు.

బొమ్మాపూర్‌లో మొదలైన కెనాల్ ట్రెంచ్ పనులు

బొమ్మాపూర్‌లో ట్రెంచ్ పనులు చేస్తున్న అధికారులు

మహదేవపూర్, జనవరి 9 : బొమ్మాపూర్ గ్రామంలో గురువారం చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన మెయిన్ కెనాల్ ట్రెంచ్ పనులు ఇరిగేషన్ అధికారుల పర్యవేక్షణలో మొదలయ్యాయి. గత నాలుగు రోజుల క్రితం ఎల్కేశ్వరంలో చేపట్టిన కెనాల్ పనులను పలువురు భూ నిర్వాసిత రైతులు అడ్డుకోగా, సుమారు 150మంది పోలీసుల బందోబస్తుతో ట్రెంచ్ పనులు నిర్వహించారు. రైతుల ఆందోళన చేస్తున్న క్రమంలో రైతులను ఎక్కడికక్కడ అడ్డుకొని పనులు కొనసాగించారు. బుధవారం ఎల్కేశ్వరంలో కెనాల్ ట్రెంచ్ పూర్తి కాగా ప్రస్తుతం బొమ్మాపూర్‌లో జరుగుతున్నాయి.

దివ్యాంగుల వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా రమేశ్

కందికొండ రమేశ్

వెంకటాపూర్, జనవరి 9 : తెలంగాణ దివ్యాంగుల సమితి మండల అధ్యక్షుడిగా కందికొండ రమేశ్‌ను ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన రమేశ్‌ను జిల్లా అధ్యక్షుడు నియమించారు. రమేశ్ మాట్లాడుతూ తనను ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు మున్నాభాయ్‌కి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు

మహదేవపూర్,జనవరి 9 : గ్రామాల్లో పారిశుధ్య పనులు పక్కాగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఎల్కేశ్వరం, బెగ్లూర్, సూరారం గ్రామాల్లో పర్యటించారు. జీపీలో నిర్వహిస్తున్న పలు రికార్డులు, రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. సూరారంలో పభుత్వ పాఠశాలలో వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీవో ప్రసాద్, జీపీ కార్యదర్శు లు అంజలిరెడ్డి, దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

చిట్యాల జనవరి 09 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ సంధాని సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, పోలీస్ కానిస్టేబుల్స్ లింగన్న, అస్లాం, రాజు, నవీన్, ప్రసాద్ పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు గోల్డ్ మెడల్

కాటారం, జనవరి 9 : సీఎం కప్ క్రీడాపోటీల్లో కాటారానికి చెందిన గిరిజన గురుకుల కళాశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు. గత నెలలో జిల్లా స్థాయి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, హ్యాండ్ బాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ క్రీడాపోటీల్లో పాల్గొనగా, మొదటిస్థానంలో గోల్డ్‌మెడల్ సాధించి రూ.లక్ష బహుమతి పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బీ లాలు, వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్, జూనియర్ వైస్‌ప్రిన్సిపాల్ మాధవి తెలిపారు. విద్యార్థులతోపాటు పీడీ మహేందర్, పీటీ శ్రీనివాస్, కోచ్ వెంకటేశ్‌లను అభినందించారు.

యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

కృష్ణ కాలనీ, జనవరి 9: యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకువచ్చిన డ్రాఫ్ట్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలు-2025ను వెంటనే రద్దు చేయాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్‌నాయక్ గురువారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల నిర్వహణలో గవర్నర్ల జోక్యం ఇబ్బందికరంగా మారిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం ఏకధాటిగా అధికారాల కేంద్రీకరణకు తీసుకువచ్చిన ఈ ముసాయిదా ఫెడరలిజాన్ని దెబ్బతీస్తుందన్నారు. ఈ యూజీసీ నిబంధనల ముసాయిదాను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేదంటే దేశ వ్యాప్తంగా సేవాలాల్ సేన, సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు.

దుప్పి మాంసం పట్టి వేత

మహాముత్తారం,జనవరి 9 : మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీ పరిధి ఆంజనేయపల్లి గ్రామానికి చెందిన కొర్ర సత్య ఇంట్లో ఐదు కిలోల దుప్పి మాంసం దొరికింది. పెగడపల్లి ఎఫ్ఆర్వో వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మదగిన సమాచారం మేరకు అటవీ జంతువులకు ఉచ్చులు వేసి వాటి మాంసాన్ని విక్రయిస్తున్నాడని తెలిసి సత్య ఇంటిని సోదా చేశామన్నారు. ఈ సోదాల్లో అతని ఇంట్లో ఐదు కిలోల దుప్పి మాంసం దొరకడంతో తస్యపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ లాయర్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

టెక్నికల్ కోర్సు పరీక్షకు హాజరు కావాలి

ములుగురూరల్, జనవరి 9 : ఈ నెల 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించే టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలకు అభ్యర్థులు హాజరుకావాలని డీఈవో పాణిని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్‌లలో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షలకు రావాలని, వివరాలకు 9912342270ను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

కన్నాయిగూడెం, జనవరి 9 : గూర్లేవుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. గురువారం హనుమకొండకు చెందిన దాత నారాయణరెడ్డి స్వచ్ఛందంగా వచ్చి పాఠశాలను సందర్శించారు. 10వ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలనే దృక్పథంతో స్టడీ మెటీరియల్ అందించారు. ఎచ్ఎం వంగ పాపయ్య, ఉపాధ్యాయులు జమున, శ్యాంసుందర్, కవిత, రవీందర్, రమేశ్, కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో వైద్య శిబిరాలు

వెంకటాపురం(నూగూరు), జనవరి 9 : మండలంలోని ఏహెచ్ఎస్ హాస్టల్‌తోపాటు చిరుతపల్లి ఎంపీపీఎస్, చొక్కాల ఎంపీపీఎస్, అలుబాక, నూగూరు, తిప్పాపురం గ్రామాల్లోని పాఠశాలల్లో ఎదిర పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఎంహెచ్‌పీవీ వైరస్‌తోపాటు వ్యక్తి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఆర్‌డీటీ టెస్టు నిర్వహించి మందులు అందించారు. అదేవిధంగా వృద్ధాశ్రమం, అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డాక్టర్